నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య


గురువారం | 1 మే 2025


పేజీలు 8




# రాజంపేట మున్సిపాలిటిలో


# బకాయిల కొండ... బంధుగణం అండ





**-పురపాలక ఆదాయానికి గండి కొడుతున్న ప్రజాప్రతినిధులు,,,**

**-సామాన్యులకు ఒక న్యాయం అధికారం ఉన్న వారికి మరో న్యాయమా**






**-అద్దె కట్టుకుంటే అధికారులు ఎందుకు మౌన ముద్ర,,,**

**-బకాయిలు కట్టుకుంటే మున్సిపాలిటీ అభివృద్ధి ఎలా?**

**-సామాన్యులకు కూడా అదే వెసులుబాటు కల్పిస్తారా?**

**-రాజంపేట మున్సిపాలిటీ బకాయిదారులపై చర్యలెప్పుడు?**

2లో

# మార్కెట్టా... డంపింగ్ యార్డా..!



**-పరిశుభ్రత అంటూ ప్రకటనలేనా**

**- ప్రజా పతినిధులే పాటించకపోతే ఎలా?**

**- మనం పాటించి ప్రజలకు చెప్పాలంటున్న ప్రజలు**

**- రాజంపేట మార్కెట్‌లో అపరిశుభ్రత విలయ తాండవం**

**రాజంపేట,మేజర్ న్యూస్:** మాటలు చెప్పడం,చేతల్లో మాత్రం చూపించక పోవడం అంటే ఏమిటో రాజంపేట మార్కెట్ ను పరిశీలిస్తే స్పష్టం గా అర్థం అవుతుంది.ఇక్కడ దుకాణాలు ఏర్పాటు నడుపుతున్న కొందరు చెత్తను,చెడిపోయిన కూరగాయలను కూడా బయటికి తరలించకుండా అక్కడే డంపింగ్ చెయ్యడం తో మార్కెట్ కు వచ్చే ప్రజలకు వస్తువులతో పాటు దుర్గంధాన్ని కూడా అందిస్తున్నారు.ఇలా ఎవరైనా చేస్తే వారిని సరైన దారిలో నడిపించవలసిన ప్రజా ప్రతినిధులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రాజంపేట కు చెడ్డ పేరు వచ్చేలా,ప్రజలకు అనారోగ్యం కలిగేలా,ముక్కలు పగిలిపోయేలా మార్కెట్‌ను డంపింగ్ యార్డ్‌గా మార్చేయడంతో ముక్కు మూసుకొని ఏమి చెయ్యలేక

మిగతా 2లో

# చేయి చేయి కలుపుదాం,,,

# అమరావతికి అండగా ఉందాం

**-ఆంధ్రుల భవిష్యత్తు అమరావతి**

**-రాజధాని నిర్మాణానికి ముందడుగు**

**-ప్రతి ఆంధ్రుని భవిష్యత్తు అమరావతి తో ముడిపడి ఉంది,,,**

**-టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** చేయి చేయి కలుపుదాం ఆంధ్రుల భవిష్యత్తు రాజధాని అమరావతికి అండగా ఉందామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే రెండవ తేదీన ఆంధ్రుల భవిష్యత్తుకు మరో బీజం పడమందని, దేశ ప్రధాని చేతుల మీదుగా చరిత్రలో నిలిచిపోయేలా అమరావతి పనులు ప్రారంభం కానున్నాయని, ఇందుకు ప్రతి ఆంధ్రుడు గౌరవంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.ఒక మనిషిని నమ్మి వేల ఎకరాలు రైతులు ఇచ్చారంటే ఆయన పరిపాలన అర్థం చేసుకోవచ్చునీ, అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి అయితే యువత భవిష్యత్ బంగారు మయం అవుతుందని, ప్రజల భవిష్యత్తును కూడా వెటకారం చేస్తూ ఆంధ్ర ప్రజల భవిష్యత్తు నాశనం చేసేందుకు వైసీపీ ప్రయత్నాలు చేయడం బాధాకరమని, మూడు రాజధానుల పేరు చెప్పి పెట్టుబడి దారులు రాకుండా చేసిన ఘనత జగన్ రెడ్డికి దక్కుతుందనీ, రాజధానిని శ్మశానం అన్న వాళ్లే ఐదేళ్లు అక్కడ నుండే పరిపాలించారనీ, ఎవరు ఎన్ని మాటలు మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
గురువారం
1 మే 2025

## మార్కెట్టా ,,,డంపింగ్ యార్డా,,,

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజలులో లోపల తిట్టుకుంటూ వెళ్తున్నారు.ఇంత దారుణంగా పట్టణం కు నడ్డి బొడ్డున ఉన్న మార్కెట్ లో అపరిశుభ్రత తాండవిస్తుంటే అధికారులు, నాయకులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైనా మార్కెట్లో ఉన్న దుకాణాల్లో ఏ రోజు కా రోజు వ్యర్థాలను బయటకు తరలిస్తే, ఆరోగ్య కోసం మార్కెట్కు వచ్చి వత్తులు కొనుక్కునేవారు అనారోగ్యం పాడిన పడకుండా కాపాడిన వారవుతారని పలువురు కోరుతున్నారు.మరి ప్రజలచోట ఓట్లు వేయించుకొని పెత్తనం చేస్తున్నవారు కనీసం మార్కెట్ కు వచ్చే వారిని ఆరోగ్యవంతులుగా పంపాలని పలువురు విన్నవించుకుంటున్నారు. మరి మున్సిపల్ అధికారులు నేడు నుండైనా మాటలు కాకుండా చేతల్లో పరిశుభ్రత చూపించాలని పలువురు కోరుతున్నారు.

## చేయి చేయి కలుపుదాం,,, అమరావతి కి అండగా ఉందాం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రజల భవిష్యత్తు కోసం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో అద్భుత నగరాన్ని ఆవిష్కరించబోతున్నారని, కూల్చడం తప్ప నిర్మించడం తెలియని వైసీపీ నాయకులకు అమరావతి గురించి మాట్లాడే అర్హత లేదనీ, ప్రతి ఆంధ్రుడు గర్వ పడేలా అమరావతి నిర్మాణం ఉంటుందని, అభివృద్ధి అంటే ఏమిటో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తే,విధ్వంసం అంటే ఏమిటో జగన్ రెడ్డి చూపించారనీ, అందుకే తమ భవిష్యత్తు కోసం తిరుగులేని మెజార్టీ ఇచ్చి తిరిగి చంద్రబాబు నాయుడు నే ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే అందుకే నిరంతరం పనిచేస్తున్న నాయకులకు ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన కోరారు.రాజధాని లేని రాష్ట్రం గా ఇతర రాష్ట్రాలలో ఆంధ్రులకు అవమానాలు ఎదురయ్యాయని, భవిష్యత్తులో భారతదేశంలోని ఆంధ్రుల రాజధాని అమరావతి అని చెప్పుకునే స్థాయిలో అమరావతి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల కోసం,వారి భవిష్యత్తు కోసం,బావి తారలు మనుగడ కోసమే అమరావతి నిర్మాణం అని ప్రతి ఒక్కరూ సహకరించాలని, రెండవ తేదీ జరిగే రాజధాని పునర్నిర్మాణ పనులకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరవ్వాలని ఆయన కోరారు.

## జాతరలో భక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో గురువారం జరగనున్న గంగమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ బాబు అన్నారు. బుధవారం కానీ పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతర సందర్భంగా కొంతమంది ఆకతాయిలు వచ్చి పలు రకాల దొంగతనాలు చేసే సందర్భంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే భక్తులందరినీ అప్రమత్తం చేశామని అన్నారు. మండలంలో గంగమ్మ జాతర సందర్భంగా ఆంక్షలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులు కొంతమంది అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కూడా వారి ఎత్తున ఉంటారని అన్నారు. దొంగతనాలు జరక్కుండా కట్టుదిట్టం పాటించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా జాతర జరిగే ప్రాంతంలో డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరణ చేస్తున్నామని అన్నారు.

## ఘనంగా ముగిసిన మహాభారత యజ్ఞం




**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని మట్లి గ్రామపంచాయతీలో తోగటపల్లి వద్ద మాండవ్య మది ఒడ్డున ఏప్రిల్ 18 వ తారీకు నుండి ఘనంగా ప్రారంభమైన మహాభారత యజ్ఞం నేటితో ముగిసింది. ప్రతి రోజు మధ్యాహ్నం సీతామాలక్ష్మి చే హరికథ తోను రాత్రి మహాభారత నాటకాలతోనూ భక్తులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమానికి మండల నలుమూలన ఉండే కాక చుట్టుపక్కల మండలాలనుండి ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఆఖరి రోజు అయిన బుధవారం దుర్యోధన వధ నాటకం ప్రజలను ఎంతగానో ఆకట్టుకునింది. ముఖ్యంగా యుద్ధ శీను లో దుర్యోధన సంహారం ప్రజలను ఎంతగానో ఆకట్టుకునుంది. అనంతరం ద్రౌపతి దేవి అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు అనంతరం జరిగింది రాత్రి చెక్కభజనలు, శ్రీరాముని కళ్యాణం హరికథ విభక్తులు ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు మహాభారత కమిటీ నిర్వాహకులు దగ్గరుండి నిర్వహించడం జరిగింది.



## రాజంపేట మున్సిపాలిటీలో బకాయిల కొండ.. బంధుగణం అండ

**12, 13, 16, 17, 18, 21 ఇవి నారాయణ, చైతన్య ర్యాంకులు కాదు. రాజంపేట మున్సిపాలిటీకి మార్కెట్ లో షాపులవారు అద్దె బకాయిపడిన నెలలు. ఒక్కొక్కరు ఒక లక్ష నుంచి మూడున్నర లక్ష దాకా,ప్రజా ప్రతినిధుల బంధువులు కూడా కట్టకుండా ఎగ్గొట్టారు. వారికి గత ప్రభుత్వంలోని మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నందువల్లే అధికారులు పట్టుబట్టి వసూలు చేయలేకపోతున్నారనీ,మరి దాదాపు 20లక్షలు మార్కెట్లోని దుకాణం దారులు బకాయిలు ఉంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు.అంటే బలం ఉన్న వారికి రాజంపేట మార్కెట్లో దుకాణాలు ఏమైనా మున్సిపల్ అధికారులు కేటాయించారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్** అన్ని మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో ముందుకు పోతుంటే రాజంపేట మున్సిపాలిటీ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడేలా తయారైంది. ఇప్పటికే పారిశుధ్యం విషయంలో పూర్తిగా చేతులెత్తేసి ప్రజలకు చుక్కలు చూపిస్తున్న అధికారులు, ఏకంగా మున్సిపాలిటీకి రావాల్సిన దాదాపు 20 లక్షల రూపాయల బకాయిలు చెల్లించకుండా దర్జాగా మార్కెట్లో రూములు బాడుగకు తీసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా బలం ఉన్న వారికి భరోసా ఇస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రాజంపేట మున్సిపల్ పరిధిలో మార్కెట్లో దుకాణాలు పెట్టుకునేందుకు నెలవారి బాడుగుల చెల్లింపుతో అగ్రిమెంట్ చేసుకుని ఒక్కొక్కరు దాదాపు లక్షల మేర బకాయిలు ఉన్నారు. దాదాపు పదిమంది బకాయిలు చెల్లించకుండా వారి వ్యాపారాలు కొనసాగిస్తున్న మరి ఎందుకనో అధికారులు చర్యలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. బహుశా గత ప్రభుత్వంలో ఈ కేటాయింపులు జరగడం, ప్రజా ప్రతినిధులు వారి వెనుక ఉండడం, వారిని బకాయలు చెల్లించమంటే ఎక్కడ ప్రజా ప్రతినిధులు తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తారనే భయం ఉండడంతో, మున్సిపాలిటీకి ఆదాయం రాకపోయినా సరే, రాజకీయ బలం ఉన్న వారి జోలికి పోకపోయినా సరే,తాము ప్రజలకు సేవ చేయకపోయినా సరే ఎలాగోలా రాజంపేట మున్సిపాలిటీ లో ఉన్న ప్రజల వద్ద నుండి పన్నులు వసూలు చేస్తాం కానీ, రాజకీయ నాయకుల పలుకుబడితో మార్కెట్లో మున్సిపాలిటీకి చెల్లించాల్సిన బకాయిల జోలికి మాత్రం తాము వెళ్లేదే లేదని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



50. [illegible]

| [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|
| 1 | [illegible] | 353168/- | 12 నెలలు |
| 2 | [illegible] | 113952/- | 12 నెలలు |
| 3 | [illegible] | 308148/- | 16 నెలలు |
| 4 | [illegible] | 331074/- | 18 నెలలు |
| 5 | [illegible] | 209318/- | 18 నెలలు |
| 6 | [illegible] | 228104/- | 17 నెలలు |
| 7 | [illegible] | 100236/- | 12 నెలలు |
| 8 | [illegible] | 104457/- | 13 నెలలు |
| 10 | [illegible] | 213171/- | 21 నెలలు |

[illegible]

**సామాన్యులకు ఇదే మినహాయింపు ఇస్తారా?**

రాజంపేట మార్కెట్లో దాదాపు లక్షల మీద బాకీ ఉన్న దుకాణాల జోలికి వెళ్లకుండా, నిబంధనల మేర బాడుగలు చెల్లిస్తున్న వారికి కూడా ఇలా సంవత్సరాల తరబడి బాడుగలు చెల్లించకపోయిన మినహాయింపు ఇస్తారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల బంధువులు, అంగబలం ఉన్నవారు, నాయకుల అండదండలు ఉన్నవారు లక్షల రూపాయలు కట్టకపోయినా పట్టించుకోరు కానీ, మార్కెట్ నందు రోడ్డుపై దుకాణాలు పెట్టుకున్న డబ్బులు వసూలు చేస్తారని, మరి సామాన్యులకు ఒక విధంగా, రాజకీయ బలం ఉన్న వారికి మరో విధంగా అధికారులు వ్యవహరించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అసలు ఇన్ని నెలలు బకాయలు చెల్లించకుండా దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు అర్థం కాని పరిస్థితిలా తయారైంది.

**రాజకీయ నాయకుల ఒత్తిడితోనే చర్యలకు వెనుకడుగు,,,**

గత ప్రభుత్వంలో రాజంపేట మార్కెట్లో దుకాణాలు దక్కించుకున్న వ్యక్తులు బాడుగలు చెల్లించకుండా సంవత్సరాలు తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నందుకు అసలు కారణం రాజకీయ ఒత్తిడిలే. గత ప్రభుత్వంలో మున్సిపాలిటీలో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తుల కు సంబంధించిన వారే బకాయిలు పడడం, వారి అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించారని పలువురు తెలియజేస్తున్నారు. జనవరిలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కూడా ఈ బకాయిల విషయం కౌన్సిల్ దృష్టికి వచ్చినా నాలుగు నెలలు గడుస్తున్న నేటికీ వారికి ఎటువంటి నోటీసులు వెళ్లలేదంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. మరి మున్సిపల్ కార్యాలయంలో నోటీసులు పంపించేందుకు కూడా అధికారులకు తీరికలేదో లేక బకాయలు పడ్డ వారికి బాగా సహకరిస్తున్న అధికారులు ఎవరైనా ఉన్నారో తెలియదు కానీ దర్జాగా రాజకీయ ఫలంతో మార్కెట్లో నిర్వహించుకుంటూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారు. మరి ఇప్పటికైనా సామాన్య వ్యాపారులతోపాటు ఇలాంటి బకాయి దారులకు కూడా ఒకే చట్టం వర్తించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దేవతామూర్తుల వేషధారణలో కనువిందు చేస్తున్న ఏవీఎస్ గురు ప్రసాద్ ఆచారి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** కోడూరు పట్టణ పరిధిలో మార్కెట్ వీధిలో స్వర్ణకారుడైన ఏవీఎస్ గురు ప్రసాద్ ఆచారి శ్రీ శ్రీ శ్రీ బలిజపల్లి గంగమ్మ తల్లి జాతరలో దేవతామూర్తుల వేషధారణలో గంగమ్మ తల్లి భక్తులకు దర్శనమిస్తూ కనువిందు చేయడం అతని నైజం. వివరాల్లోకెళితే ఏవీఎస్ గురు ప్రసాద్ ఆచారి బంగారు నగలు తయారు చేయడం అతని వృత్తి కానీ అతనికి దేవతామూర్తుల వేషాలు వేయడం ఆసక్తి కనబరుస్తూ ఉంటాడు. రైల్వే కోడూరులో ప్రతి సంవత్సరం జరిగే శ్రీ శ్రీ శ్రీ బలిజపల్లి గంగమ్మ తల్లి జాతరలో గంగమ్మ తల్లి వేషధారణలో అందర్నీ ఆకట్టుకోవడం జరుగుతుంది. ఇలా ఒక వేషమే కాకుండా దుర్యోధనుడు, శ్రీకృష్ణుడు, యమ బటుడు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, కాళికామాత ప్రతి సంవత్సరం ఇలా వేషధారణలో కనువిందు చేస్తూ విచ్చేసిన గంగమ్మ తల్లి భక్తులను ఆకట్టుకుంటూ ఉంటాడు. ఇలా అతని ఆసక్తిని గమనించిన అతని స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు అతని ప్రతిభను గుర్తించి అభినందనలు తెలియజేశారు.

## మదనపల్లెలో సందడి చేసిన ప్రముఖ హీరోయిన్ మెహరీన్

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- విచ్చేసిన రమేష్,ఆర్యన్,సతీష్,ఎల్లంపల్లి ప్రశాంత్,దేవత సతీష్**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో బుధవారం ప్రముఖ హీరోయిన్ మెహరీన్ సందడి చేశారు.పట్టణంలోని కదిరి రోడ్డు,ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఇమ్మడి సిల్వర్ జువెలరీ షోరూంని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరోయిన్ మెహరీన్ ను ఆహ్వానించారు. ఆమె ఇమ్మడి సిల్వర్ జువెలరీ షాపు ఓపెనింగ్ హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా మెహరీన్ మాట్లాడుతూ మదనపల్లి అంటే చాలా ఇష్టమని,ఇప్పటికే రెండు పర్యాయాలు ఈ ప్రాంతంలో పర్యటించినట్లు తెలిపారు.ఇమ్మడి సిల్వర్ జువెలరీ షాపును ఆదరించాలని కోరారు. ఇమ్మడి షాప్ యజమాని రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ హీరోయిన్ మెహరీన్, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.మదనపల్లెలో 8వ షాపును ప్రారంభించడం జరిగిందన్నారు.త్వరలోనే బెంగళూరు,కాకినాడ, నెల్లూరు, భీమవరం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రోజురోజుకి విస్తరిస్తున్న మదనపల్లి పట్టణంలో ప్రముఖ బంగారు,సిల్వర్ షోరూమ్స్ ప్రారంభం కావడం సంతోషమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు ఆర్యన్,సతీష్, దేవతా సతీష్,ఎల్లంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# ఆక్రమణల నుండి స్మశాన వాటికను కాపాడండి

- తహసీల్దార్ కార్యాలయం ముందు గ్రామస్తుల ధర్నా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్మశాన స్థలాలు కాపాడాలని ,కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.బుధవారం వేంపల్లి గ్రామ పరిధిలోని కన్నెమడుగువారిపల్లి,దిగువ కొనకుంట్లవారిపల్లి, ఎగువ కొనకుంట్లవారిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు తమ స్మశాన భూమిని కబ్జా చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి తాము మేటిగడ్డ కాలువ నందు స్మశానాన్ని ఏర్పాటు చేసుకొని చనిపోయిన వారిని అక్కడే సమాధి చేసుకుంటు న్నామని, అయితే ఇటీవల కొంతమంది రియల్టర్లు స్మశానానికి అనుకున్న ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వ స్థలాన్ని,స్మశానాన్ని ఆక్ర మించుకొని దౌర్జన్యంగా కబ్జా చేశారని,స్మశాన భూముల్ని కాపాడాలని కోరారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రియల్టర్లు రెచ్చిపోయి ప్రభుత్వ స్థలాలు,స్మశానవాటికలు ఆక్రమించుకుంటున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ స్థలాలను స్మశానవాటికలను రక్షించాలని కోరారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చ రిం చారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ బాబ్జికి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి, గ్రామస్తులు రవికుమార్, రాజానాయుడు, శివ,భాస్కర్, నారాయణ, శివశంకర్,ప్రశాంత్, రెడ్డప్ప,రాజన్న,రామ్మూర్తి, చంద్రశేఖర్,రవి, నారాయణ,నరసింహులు,సుధాకర్, నందినీ, అనంతమ్మ, రెడ్డెమ్మ,లక్ష్మీదేవి, రమణమ్మ, శారదమ్మ,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ నుంచి కార్మికులు విముక్తి పొందిన ప్రపంచ కార్మిక దినోత్సవం నేడే మేడే

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** 139 మేడే రోజున వాడవాడలా సిపిఐ ఏఐటీయూసీ జెండాలు ఎగురవేసి కార్మిక అమరవీరులకు నివాళులు అర్పిం చాలనికార్మికవర్గానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ పిలుపు నిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం నేడే మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని చికాగోలో జరిగిన కార్మిక లోకం రక్తతర్పణం చేసి కేవలం తమ దేశపు కార్మికవర్గానికే కాకుండా ప్రపంచ కార్మిక లోకానికికంతటికీ కొత్త వెలుగును అందించిన దినం ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మేడే ను కార్మిక



లోకం అంత ఘనంగా నిర్వహించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు.బుధవారం రైల్వేకోడూరు ఏఐ టీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గ సమస్యల పైన ఏఐటియుసి నిరంతర పోరాటాలుకొనసాగిస్తుందని తెలియజేశారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో కూడా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని , జిల్లాలో ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఎక్కువ సంఖ్యలు హాజరై కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలు



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలోని మల్లూరు క్రాస్ రోడ్ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆఫ్ఘాన్ సిపాయిత్ ఖాన్ 19 సంవత్సరాలు అక్కడ అక్కడే మృతిచెందగా షేక్ ఖాదర్ వలీ 20 సంవత్సరాలు అనే వ్యక్తికి గాయాలు కావడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు వీరు కడప నుండి చిన్నమండెమునకు కొన్ని వస్తువులు తీసుకు వస్తుండగా మదనపల్లి నుండి రాయచోటికి వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వారు తెలిపారు ఇరువురు పెయింటింగ్ పనిచేసేవాళ్ళుగా పోలీసులు తెలిపారు హెడ్ కానిస్టేబుల్ దస్తగీర్ కేసు నమోదు చేసి మరింత సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వారు తెలిపారు

# అదనపు కట్నం కేసులో భర్తకు రెండేళ్ల జైలు

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తకు తంబళ్లపల్లె కోర్టు జడ్జి నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. ఎందుకు సంబంధించి ఏపీపీ కథనం మేరకు.. పెద్దతిప్ప సముద్రం మండలం, గుంటుపల్లికి చెందిన శశికళ తన భర్తపై పీటీఎంలో కేసు పెట్టింది. ఈ కేసులో ముద్దాయిగా ఉన్న కర్ణాటక రాష్ట్రం, చింతామణి తాలూకా, జుంజునపల్లికి చెందిన భర్త జె.సి.మంజునాథ రెడ్డిపై తంబళ్లపల్లి కోర్టులో కేసు జరిగింది. పూర్వాపరాలను విచారించిన పిదప, నేరం రుజువు కావడంతో మంజునాథ రెడ్డికి జడ్జి రెండేళ్లు జైలు శిక్ష పదివేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# పందెం కోళ్లు వేలం - 6100 ఆదాయం

**కలికిరి మేజర్‌న్యూస్:** పందెం కోళ్ల వేలం పాటలో పోలీస్ స్టేషన్ కు 6,100 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. కోడిపందెం ఆడుతున్న సమయంలో పోలీసులు దాడి చేయడంతో పట్టుబడిన కోడిపుంజులను పోలీస్ స్టేషన్ లో బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో నాలుగు కోళ్లను వేలం వేయగా ఆరు వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ వేలంపాట కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ , ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజంపేటలో ఘనంగా శ్రీ శ్రీ జయంతి వేడుకలు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు 116వ జయంతి వేడుకలు తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.సమితి జిల్లా సహాయకార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బి.వి.నారాయణ రాజులు పట్టణంలోని జవుళీ బజారులో గల శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, శ్రామికుల పక్షాన నిలిచి కవిత్వం రచించిన మహాకవి శ్రీశ్రీ అభ్యుదయ కవిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజా కవిగా, అభ్యుదయ సాహిత్య రథసారథిగా ఆంధ్ర సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవితా మహాప్రస్థాన యుగ కర్తగా శ్రీ శ్రీ పేరు గడించారని అన్నారు.తెలుగు సాహిత్యానికి సంబంధించినంత వరకు 20వ శతాబ్దం నాదేనని ఉద్ఘాటించిన విప్లవ కవి శ్రీశ్రీ అని వారు శ్లాఘించారు.ఈ కార్యక్రమంలో మానవతాస్వచ్ఛందసేవాసంస్థ గౌరవా ధ్యక్షులుతుంగావెంకటరమణారెడ్డి విద్యార్థులు ప్రియాంక, ఉష, జాగృతి పాల్గొన్నారు.

# మాధవరం-1లో ముగిసిన భగవద్గీతా అవగాహన కార్యక్రమాలు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలోని శ్రీ బద్రావతి సమేత భావ నారాయణ స్వామి,శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రతినిధుల ఆధ్వర్యంలో భగవద్గీత పఠనంపై గత మూడు రోజులపాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు బుధవారం నాటికి ముగిశాయి. అనం తపురంజిల్లా శాంతానంద ఆశ్రమ ఆధ్యాత్మిక గురువు గురు సేవానంద స్వామి,సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర భగవద్గీత పఠనంపై గత మూడు రోజులుగా అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. శ్రీమద్ భాగవతం, అమృత వచనములు మహావిష్ణు సహస్ర నామ పారాయణం, గోవింద నామములు వినిపించారు.పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజర య్యారు.అనంతరం ఎయస్ఐ సుబ్బ రామచంద్రకు ఆలయ ప్రతినిధులు సాలు వతో ఘనంగా శాలువాతో సత్కరించారు.

# అంటరానితనాన్ని రూపుమాపుదాం



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలో అంటరానితనాన్ని లేకుండా చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ కృపావతి అన్నారు మం డలంలోనిగోపగుడిపల్లి పంచాయతీఅడపల మాలపల్లిలో గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా కులవిక్షత కు గురి అవుతున్నారా అగ్రకులాల వారు మీ పట్ల వివక్షత చూపుతుంటే ధైర్యంగా వచ్చి అధికారుల దృష్టికి గ్రామసభ దృష్టికి తీసుకురావాల న్నారు ప్రతి నెల చివరి వారంలో మండ లంలో దళిత గ్రామాలలో పౌర హక్కుల సమావేశం ఏర్పాటు చేస్తామని గ్రామాలలో ఎక్కడైనా వివక్షతకు గురవుతున్నట్లు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు మం డలంలోపౌరహక్కులకుభంగం వాటిల్లకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివక్షతకు గురవుతున్న వారి పక్షాన ప్రభు త్వం ఉంటుందని ఆమె పేర్కొన్నారు ఈ సమావేశంలో ఆర్ ఐ సమత్ ఖాన్ వీఆర్వోలు వెంకటసుబ్బయ్య రాధిక పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

- హెడ్ కానిస్టేబుల్ సేవలు పోలీసు యంత్రాంగం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది - జిల్లా అదనపు ఎస్పీ పరిపాలన వెంకటాద్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన టి. సుండుపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పూల లక్ష్మీనరసయ్య జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్, పూల లక్ష్మీనరసయ్య కు శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ సుమారు 38 సంవత్సరాల పాటువిధులునిర్వహించి,పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని అదనపు ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతోఆరోగ్యంగా,ఆనందంగాగడపాలని ఆకాంక్షిం చారు. అలాగే అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసాఇచ్చారు.వారియోగక్షేమాలుఅడిగి తెలుసుకున్నారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ లను అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ పూల లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ నన్ను ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలకడం, సత్కరించడం నా జీవితంలో ఎన్నటికీ మరచిపోనని జిల్లా అదనపు ఎస్పీ కు ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలో కానిస్టేబుల్ గా ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య , ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తించారు, వీరు జీఎస్ఈలు, 15 క్యాష్ రివార్డులు అందుకున్నారు. భార్య ప్రమీల గృహిణి కాగా, కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీరుగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టి.సుండుపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ నేడు హెడ్ కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ. యం. శ్రీనివాసులు,ఏఏఓ.జె.త్రినాధసత్యం,ఆర్ఐలు వి.జె.రామక్రిష్ణ, యం. పెద్దయ్య, ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు, పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం

- హాజరైన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్,ట్రైనర్ ఎన్.ఎస్ రెడ్డి





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్,ట్రైనర్ ఎన్ ఎస్ రెడ్డి, కౌటిల్య కోచింగ్ సెంటర్ తిరుపతి. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కమ్యూనికేషన్ నైపుణ్యాలు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం కూడా ప్రతి విద్యార్థి జీవన ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తుందనీ అలాగే మంచి కమ్యూనికేషన్ ఉండడం వల్ల అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవచ్చు చెప్పారూ. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూకెరియర్అభివృద్ధిలో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాధాన్యత ఎంతో ఉన్నదో స్పష్టంగా వివరించారు.ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు మాట్లాడుతూ విద్యా ర్థులు తమఅభ్యుదయాన్నిసాధించాలంటే తరచూ ఇలాంటిశిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనడం అవసరమన్నారు.అనంతరం హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగ్యపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్‌సెల్ ఇంచార్జ్ కే.ఈశ్వర్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా న్యాయవాది ఆదినారాయణ

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఏజిపి గా ఒంటిమిట్ట గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది జి.ఆదినారాయణరావును సిద్ధం కోర్టు ఏజీపీగా నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులను జారీ చేసింది. ఈయన గత 12 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీలోక్రియాశీలకంగాపనిచేస్తూన్యాయ విభాగంలో పలు కీలక పదవులను చేసి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు పొందారు. ఈయన తెలుగుదేశం పార్టీకి చేసిన పనులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు సిద్ధవటం కోర్టు గా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన ఉమ్మడి కడప జిల్లా లోని నాయకులు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ నాపై నమ్మకంతో ఏజీపీ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేసారు



# హంసవాహనంపై ఊరేగిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి


- శ్రీ పాలేటి గంగమ్మ పూజారులచే ప్రత్యేక పూజలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తెట్టు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవా లను పురస్కరించుకొని బుధవారం హంస వాహనం తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ పూజారులు మరియు పూజారి వారిపల్లె భక్తాదులు అందరూ కలిసి తెట్టు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి హంసవాహనం పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.తదుపరి స్వామివారి హంస వాహనం ఊరేగింపు నందు మేళాలు, జాగర్లు మరియు పలకలుఏర్పాటు చేయబడినవి. అదేవిధంగా బాణసంచా వెలుగులతో విద్యుత్ దీప్ప అలంకరణలతో స్వామివారు ఊరేగింపు జరుపబడింది.ఈ కార్యక్రమం నందు తెట్టు గ్రామ ప్రజలు మరియు భక్తాదులు అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.గుడి దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి పూజారి చిన్నగం గులప్ప కుటుంబ సభ్యులు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారివారి పల్లె భక్తాదులు మరియు పూజారివారి కుటుంబం సభ్యులందరూ పాల్గొని స్వామివారి హంస వాహనాన్ని వేడుకగా జరిపారు.స్వామివారి హంస వాహన ఊరేగింపు ఏర్పాట్లను పూజారి అంజి దగ్గరుండి పర్యవేక్షించారు.

# ఆంధ్ర రాష్ట్ర నూతన హజ్ కమిటీ చైర్మన్‌గా హసన్ భాషా

శుభాకాంక్షలు తెలియజేసిన సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర నూతన హజ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన హాజీ షేక్ హసన్ భాష నీ విజయవాడలోని లబ్బీపేట ప్రాంతంలో ఉన్న హజ్ కమిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం.ఈ సందర్భంగా సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ హజ్ కమిటీ చైర్మన్ పదవి చేపట్టిన హసన్ భాష తమ అనుభవంతో ముస్లింల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తారనే నమ్మకం తనకు ఉందని తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం సోదరుల హక్కులను పరిరక్షిస్తూ హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా హజ్ యాత్రికులకు అవసరమైన సమాచారం శిక్షణ అవసరమైన సదుపాయాల పరంగా హజ్ కమిటీ మరింత చురుకుగా పని చేయాలనే సూచనలూ చేశారు. నూతన చైర్మన్ పర్యవేక్షణలో హజ్ యాత్రికులకు అనుకూల వాతావరణం నెలకొల్పే విధంగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షించారు.హాజీ షేక్ హసన్ భాష ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నియామకాన్ని ఒక బాధ్యతగా భావించి, ముస్లిం సోదరుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల మద్దతుతోహజ్ కమిటీని సమర్థవంతంగా నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా, ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర నాయ కులు షేక్ బాజీ స్థానిక మైనారిటీ నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సౌహార్దపూరిత వాతావరణంలో నిర్వహించారు.

# కార్మిక లోకం వర్ధిల్లాలి

మే డే శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం పీడిత జాతికి మహోత్స వమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శ్రామి కులు, కార్మికుల్లో మేడే కొత్తస్ఫూర్తిని రగిలించాలని ఆకాంక్షించారు. కార్మికుల్లో చైతన్యం వెల్లివిరియాలన్నారు. శ్రమ దోపిడీని అరికట్టేందుకు ఉద్యమ స్ఫూర్తితోపోరాడాలన్నారు.గతజగన్ ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కృషి చేసిందని,ఆటో కార్మికులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు, చేనేతలు, రజకులు తదితరదినసరిశ్రామికులకుఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి అప్పటి సీఎం జగన్ కృషి చేశారన్నారు.జగనన్న తోడు క్రింద చిరువ్యాపారులకువడ్డీలేని రుణాలు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్మిక, కర్షక, శ్రమజీవుల లోకానికి శ్రీకాంత్ రెడ్డి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తపురమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మింప చేయడం అభినందనీయం ఆదర్శనీయం దుద్యాల గ్రామంలో జరిగిన కొత్తపురమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కొత్తపురమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. సంబేపల్లె మండలం దుద్యాల గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ సాధు రాజ గోపాల్ రెడ్డి మరియు దాతలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి అత్యంత వైభవోపేతంగా కొత్తపురమ్మఆలయపునఃప్రారంభపూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం జరిగిన పూజలలో రాయలసీమ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల డైరెక్టర్ ఆనందరెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, బసిరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి తదితర నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి ఆలయ కమిటీ అధ్యక్షుడు సాధు రాజగోపాల్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి, తీర్థ ప్రసాదాల అందచేసి దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దాతలు, గ్రామస్తులు కలసి కొత్తపురమ్మ ఆలయాన్ని మంచి శిల్ప కళా నైపుణ్యంతో నిర్మింప చేయడం అభినందనీయం, ఆదర్శ నీయమన్నారు. మూడు రోజులుగా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. ప్రజ లందరిలో భక్తి భావం పెంపొందాల న్నారు. అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మూడు రోజులుగా అన్నదానం చేస్తున్న దాతలను శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి వైఎస్ఆర్





సిపి మండల నాయకుడు మదన్ మోహన్ రెడ్డి, వివి ప్రతాప్‌రెడ్డి,ఎంపిటీసీలుమీసాలభాగ్యమ్మ ఆంజనేయులు, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, నాయకులు చంద్రమౌళీశ్వర రెడ్డి శేఖర్ నాయుడు బత్తల రమణ రాజగోపాల్, కోటి మహేశ్వర్ రెడ్డి, హరీఫ్, బెల్లం రెడ్డి కుమార్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఆనంద పార్థసారథి ఇంట పెళ్లి సందడి

– హాజరైన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నిస్సార్ అహ్మద్ – నూతన వధూవరులకు ఆశీస్సులు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం,సిటిఎం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆనంద పార్థసారథి నూతన గృహ ప్రవేశం,కుమారుడి వివాహం కన్నుల పండుగలా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి హాజరు కాగా ఆయనతో కలిసి మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ నూతన వధూవరులనుఆశీర్వదించిశుభాకాంక్షలుతెలియజేశారు. మదనపల్లె రామతుల సమ్మ కల్యాణ మండపంలో సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి కుమారుడివివాహ వేడుకలు జరిగాయి. సిటిఎంలో బుధవారం నూతన గృహ ప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా మదనపల్లె వైసిపి నాయకులు,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటినుండే ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి 2029లో వైకాపా గెలుపే లక్ష్యంగా పని చేయాలని,తద్వారా మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తోపాటు డాక్టర్ తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,ఏపి ఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా, వైకాపా రాష్ట్ర మహిళా బీరంగి రేవతి,బాబ్ జాన్,వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, కౌన్సిలర్లు బిఏ ఖాజా,సుగుణ ఆంజనేయులు,రాజేష్,శీలం రమేష్, అనంత మునిశేఖర్,సర్పంచులు గువ్వల నాగరాజ రెడ్డి,ఈశ్వరయ్య, మహేష్ బాబు,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,3వ వార్డు నూర్,శారద రెడ్డి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణం కొత్తపల్లెకుచెందిన సచివాలయ వాలంటీర్ సులేమాన్ఇటీవల జరిగిన ప్రమాదంలోమృతిచెందారు. బుధవారంసులేమాన్‌కుటుంబాన్ని వైఎస్ ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. అతని మృతిపైసంతాపంతెలిపివారికుటుంభసభ్యులను పరామర్శిం చారు. వారికుటుంభానికి తోడుగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి భరోసానిచ్చారు.

**వైఎస్ఆర్ సిపి నాయకుడు ఆర్షద్ ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి :** రాయచోటి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు ఆర్షద్ మెదడు కు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. బుధవారం రాయచోటి పట్టణం లో ఆర్షద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసు కున్నారు. త్వరితగతిన ఆరోగ్య వంతుడవ్వాలని ఆకాంక్షించారు.

**పెయింట్ షాప్ ఓనర్ మహమ్మద్ అలీ మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి :** రాయచోటి పట్టణం నాజ్ హాల్ సమీపంలో పెయింట్ షాప్ ఓనర్ మహమ్మద్ అలీ మృతి చెందారు. మహమ్మద్ అలీ భౌతిక కాయాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిసందర్శించి నివాళులర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి, వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష, షబ్బీర్, రౌనక్, కొలిమి చాన్ బాష,రియాజుర్ రెహమాన్,పట్టణ అధ్యక్షుడు నవాజ్,నవరంగ్ నిస్సార్, అబుజర్, యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వరలక్ష్మి బుధవారం పదవీ విరమణ పొందారు, ఆమెకు మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ,పుట్టిన వాడు మరణించక తప్పదు అన్న సత్యమును అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ కూడాఅంతే సత్యమనితెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా చేరి 34 సంవత్సరాలు తన సర్వీసును ప్రజలకు అందించినందుకు, అదేవిధంగా తన సర్వీసులో ఎన్నో ఆటంకాలు ఎదుర్కొని, ఎంతో చాకిచెక్కగా ఎక్కడా చెడ్డ పేరు తెచ్చుకోకుండా తన సర్వీసును పూర్తి చేసుకున్నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమెను కొనియాడారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సిబ్బందితో ఆయన వరలక్ష్మికి సాలవాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అందరూ కలిసి ఆమెను ఎంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల డెవలప్మెంట్ అధికారిని నూర్జహాన్, జడ్పిటిసి మెంబర్ శివరాం గౌడ్, బాలికల కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద స్వర్ణకార కుటుంబాలకు ఉపాధి కల్పించి,ఆదరించాలి

– అక్షయ తృతీయ వేళ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి విజ్ఞప్తి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చేతివృత్తి స్వర్ణకారులను ఆదరించాలని అఖిల భారత స్వర్ణకారుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కోరారు. అలాగే దేశ ప్రజలందరికి అక్షయ తృతీయ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పేద స్వర్ణకార కుటుంబాలకు ఉపాధి కల్పిస్తు అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ జ్యువెలరీ రంగం విస్తరించడంతో చేతివృత్తినే నమ్ముకున్న స్వర్ణకార కుటుంబాలు ఉపాధికి దూరమై వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారు చేతివృత్తి స్వర్ణ కారుల వద్ద కొనుగోలు చేస్తే వారిని ఆదుకోన్నట్లు అవుతుందని సూచించారు. అలాగే స్వర్ణ కారులు అపోహలు విడాలన్నారు. తరాలుగా స్వర్ణకార చేతివృత్తినే జీవనంగా మనుగడ సాగిస్తున్నవారిని ప్రజలు ఆదరించాలన్నారు.

# వార్డులకు సమాన నిధులు కేటాయింపులో వివక్ష ఎందుకు...?

– కేవలం 5 వార్డులకే 4.50 కోట్లు రూపాయల పనులు మంజూరు – అభివృద్ధికి ఆటంకం లేకుండా అజెండా అమలు చేయాలని విజ్ఞప్తి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మున్సిపాలిటీలో బుధవారం కౌన్సిల్ ప్రత్యేక మరియు అత్యవసర సమావేశాలు చైర్ పర్సన్ వరపన మనుజా రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఇందులో భాగంగా కౌన్సిల్ నందు వైయస్ఆర్ సీపీకి మెజారిటీ ఉండటంతో రెండు సమావేశాల్లో కొన్ని అంశాలు మినహా అజెండాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ముఖ్యంగా మునిసిపాలిటీలో 35 వార్డులు ఉంటే అందులో కేవలం 5 వార్డులకే 4.50 కోట్లు రూపాయలు కేటాయించి మిగిలిన వార్డుల అభివృద్ధిని విస్మరించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.అదేక్రమంలో మరో నాలుగు వార్డు లకు 40 లక్షలు మాత్రమే అభివృద్ధికి పరిమితం చేశారు. మిగిలిన23వార్డులకుకేటాయింపులుసూన్యం అయ్యాయిని 27 వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా ఆరోపిం చారు.ఇది ఆక్షేపనీయమని పేర్కొన్నారు.పుర ప్రజలందరూ మున్సిపాలిటీకి పన్నులు చెల్లిస్తుంటే అభివృద్ధిలో అన్ని వార్డులకు సమాన కేటాయింపులు ఎందుకు ఉండవని లేవనేత్తారు. 23 వార్డులలో అభివృద్ధి పనులు అజెండాలో చేర్చకపోవడం వెనుక ఎవరు వున్నారని నిలదీశారు.ఆ వార్డు ప్రజలకుత్రాగునీరు,రోడ్లు,కాలువలు,మౌలిక సదుపాయాల అవసరం లేదా అని గొంతు విప్పారు.ఆరవ వార్డు కౌన్సిలర్‌ప్రసాద్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధికి అవరోధం లేకుండా,వార్డు ప్రజలకు ఇబ్బంది కాకుండా ఎజెండాను అమలు చేయాలన్నారు.అభ్యంతరాలు ఉన్న అంశాలను రద్దుచేయాలన్నారు.23వార్డుకౌన్సిలర్ గిరిజ మాట్లాడుతూ తమ వార్డులో ఒక్క అభివృద్ధి పని కూడా అజెండాలో చేర్చకపోవడం పట్ల గల మెత్తారు.చైర్ పర్సన్,అధికారుల వైఖరిని ఖండించారు.32వ వార్డు కౌన్సిలర్ నాగార్జున బాబు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేతోందని ఆరోపించారు.మున్సిపాలిటీ షాప్ రూములు అద్దెకివ్వక పోవడం వలన ఆదాయ వనరులకు గండిపడుతోందన్నారు.మారినపరిస్థితులకు అనుగుణంగా రూముల అద్దె ధరలను సవరిస్తే బాడుగల ద్వారా ఆదాయం వస్తుందనితెలిపారు.20వవార్డుకౌన్సిలర్ పచ్చిపాల తులసి మాట్లాడుతూ అభివృద్ధి పనులన్నీ కొన్ని వార్డులకే పరిమితం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మెజార్టీ సభ్యులు ఉన్నామని,ప్రశ్నించే వారి వార్డులఅభివృద్ధిని విస్మరించడంపైఅభ్యంతరంతెలిపారు.ఈసమావేశంలో కౌన్సిలర్లు,కో-ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి,మునిసిపల్ అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.ఇందు లోభాగంగా పెహల్గామ్ కాల్పుల ఘటనలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

## మిట్స్ కళాశాలలో అట్టహాసంగా జిమాక్స్ -2కే25

– ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ రాష్ట్రపతుల మనువళ్లు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు బుధవారం జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం జిమాక్స్ -2కే25 కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన భారత మాజీ రాష్ట్రపతులు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు వీ.వీ గిరి యొక్క మనువడుఅయినడాక్టర్‌జి.సుబ్రమణ్యంశర్మ,చైర్మన్‌అండ్ ఎం.డి,సుధీక్ష గ్రూప్‌అఫ్ కంపెనీస్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని,ఆ లక్ష్యాన్ని సాధించడానికి కృషిచేయాలన్నారు. ఇంజి నీరింగ్ విద్యలో నాణ్యత పెంపు కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభు త్వాలు అనేక చర్యలు తీసుకొని ప్రాక్టికల్ లెర్నింగ్,ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనలపై ప్రాధాన్యం పెంచుతున్నాయి.దీనివల్లయువ ఇంజినీర్లు ప్రాజెక్ట్-ఆధారిత అభ్యాసం ద్వారా పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగఅవకాశాలు పొందవచ్చునన్నారు. సాంకేతిక అభివృద్ధి గ్రామీణ ప్రాంతాలకూ చేరువవుతూ,యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా యువ శాస్త్రవేత్తల ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తున్నాయని ఆయన అన్నారు.కళాశాలలోని పచ్చదనం చూసి ప్రకృతి మధ్య ఉన్న విద్యా వాతావరణం విద్యార్థులలో ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుందని,కళాశాల కరెస్పాండెంట్ విజయ భాస్కర్ చౌదరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ నిత్య తదితరులు పాల్గొన్నారు.

## హజ్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన పఠాన్ ఖాదర్ ఖాన్

– హజ్ యాత్రికుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తామని వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీ నుంచి హజ్ వెళ్ళే యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామని,ముఖ్యంగా రాయలసీమ వాసులకు బెంగుళూరు,హైదరాబాదు విమానాశ్రయాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుపఠాన్‌ఖాదర్‌ఖాన్ ప్రకటించారు.రాష్ట్ర హజ్ కమిటీ సభ్యునిగా పఠాన్‌ఖాదర్‌ఖాన్‌బుధవారం హజ్ కమిటీ కార్యాల యంలో భాధ్యతలు స్వీకరించారు.ఈకార్యక్రమానికిహజ్‌కమిటీచైర్మన్‌హసన్ బాషా, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్,కేంద్ర హజ్ కమిటీ సభ్యులు,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ పవిత్రమైన హజ్ యాత్రకు సంబంధించి రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యునిగా తనను నియమించిన సిఎం చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫారూక్, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు.హజ్ యాత్రకు వెళ్లే వారికి నోడల్ అధికారులను నియమించడం,స్పష్టమైన పికప్,డ్రాప్-ఆఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం,వృద్ధులు,విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సహాయ సేవలు ఏర్పాట్లు పకడ్బందీగా చేయడానికి కృషి చేస్తామని ప్రకటించారు.పురుషులు,మహిళల కోసం వేర్వేరు వసతి కేంద్రాలు, నాణ్యమైన,ఆరోగ్యకరమైన భోజన వసతి,తాగునీటి సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని వాగ్దానం చేశారు.విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స,అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడానికి ఏపీ నుంచి 1630 మంది హజ్ యాత్రకు ఈ ఏడాది వివిధ దశల్లో హైదరాబాద్,బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని,వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## శుద్ధి నీటిని సద్వినియోగం చేసుకోండి



**కలకడ,మేజర్ న్యూస్:** పంచాయతీ వారి నుంచి అందించే మినరల్ వాటర్ (శుద్ధినీటిని) వినియోగం చేసుకోవాలని కలకడ సర్పంచ్ ప్యారిజాన్, ఎంపీడీవో అబ్దుల్ రహీంలు కోరారు. బుధవారం కలకడ వారపు సంతలో మరమ్మత్తుకు గురైన రక్షిత మంచినీటి పథకం ఆర్వో ప్లాంటును వేసి కాలంనుదృష్టిలోపెట్టుకుని,ఉన్న మంచినీటిని స్థానికులు అందించాలని సర్పంచ్ ప్యారిజాన్ కృషి చేశారు. వేసవి కాలంలో మంచినీటిని వృధా చేయరాదని ఉన్న నీటిని సద్విని చేసుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో పరిశుభ్రతపాటించినీటివృధాను అరికట్టి, మంచినీరు కలుషితం కాకుండా చూడాలని పంచాయతీసిబ్బందినిఆదేశించారు. మండల కోఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, వైయస్సార్ రాజంపేటపార్లమెంటరీ కార్యదర్శి షావత్ అలీ ఖాన్, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు అలీ జిలాని పాల్గొన్నారు.




## ఈతకెళ్లి యువకుడు మృతి

యువకుని బలి తీసుకున్న గంగోత్రి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఈతకెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. పట్టణంలోని జయశ్రీ కాలనీకి చెందిన టైలర్ బాలు (29) ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సలీహిల్స్ లోని గంగోత్రి చెరువులో ఈతకి వెళ్లి మృతి చెందినట్లు స్నేహితులు చెబుతున్నారు బాలకృష్ణ అలియాస్ (బాలు) బి.కొత్తకోట పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి ముందర టైలర్ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగించేవాడని తెలిపారు. మంగళ వారం సాయంత్రం మృతదేహాన్ని వెలికి తీయడం కోసం ప్రయత్నాలు చేపట్టారు కానీ రాత్రి అవ్వడంతో తీయలేదు,బుధవారం ఉదయం అగ్నిమాపక సిబ్బంది అటవీశాఖ అధికారులు సహకా రంతో బోటు తెప్పించి. పాతాలబైరితో ప్రయత్నం చేయగా మృతదేహం వెలికితీశారు.ఈ విషయం పై అతని తల్లిఇచ్చినపిర్యాదుపై కేసు నమోదు చేసినట్టుగా సిఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు.

## ప్రభుత్వ చట్టాలు,పౌరహక్కులపై అవగాహన పెంచుకోవాలి

– మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ వెల్లడి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం కల్పించిన పౌరుహక్కులను ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని పొన్నేటిపాలెం పంచాయతీ,పనసమాకులపల్లి నందు తహసిల్దార్ ధనుంజయులు అధ్యక్షతన సివిల్ రైట్స్ డేని జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,డీఎస్పీ మహేంద్రలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో దేశ పౌరుల కోసం అనేక ఆర్టికల్స్ రూపొందించారన్నారు.చట్టం ముందు అందరూ సమానమేనని,కులం పేరుతో ఇతరులను చులకనగా చూడకూడదన్నారు.పౌర హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం తహసిల్దార్ ధనుంజయులు మాట్లాడుతూ పౌరహక్కులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు.చట్టంలో అన్ని కులాలు, మతాలవారుసమానమేనన్నారు. సమానత్వం,స్వేచ్ఛ,ప్రభుత్వ చట్టాలపై అవగాహన కల్పించేందుకు తరచూ సివిల్ రైట్స్ డేలని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్, పంచాయతీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది,ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వేసవి శిక్షణ శిబిరానికి ఎంపికైన శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం దిగివపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వేసవి శిక్షణ శిబిరానికి సిద్ధవటం మండలం నుంచి ఏకైకంగా శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ ఎంపిక చేసిందని స్కూల్ కరస్పాండెంట్ శ్రీరామ్ వినోద్ కుమార్ బుధవారం పత్రికా ముఖంగాతెలియజేశారు. సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో మానసిక నైపుణ్యతను విద్య ద్వారా ఏకాగ్రతను పెంపొందించి పిల్లలకు క్రీడలలో ఆసక్తిని పెంపొందించి తద్వారా దేశానికి మంచి క్రీడాకారులను తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు. శిక్షణ శిబిరానికి కోచ్ గా కృష్ణగౌడ్‌నిప్రభుత్వం తరపున నియమించడం జరిగింది. అని అన్నారు ప్రతిరోజుఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6:00 వరకు శిక్షణ శిబిరాలు జరుగుతాయి అన్నారుకార్యక్రమంలోవిద్యార్థులువిద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గ్రామాలలో తాగునీటి సమస్యలపై స్పందించండి..ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని తాగునీటి సమస్యలపై సచివాలయ ఉద్యోగులు స్పందించకపోతే ఉపేక్షించేది లేదని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. బుధవారం ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్ తో సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ నేటి నుండే ప్రతి గ్రామం క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు పై అక్కడికక్కడే పరిష్కరించాలని పరిస్థితి తీవ్రమైతే తమ దృష్టికి తేవాలని సూచించారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో ప్రైవేట్ బోర్లతో టైఅప్ లేదా ట్రాన్స్పోర్టింగ్ తో పరిష్కారానికి కృషి చేయాలని తీవ్రమైన సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కార మార్గాలు అన్వేషిస్తామన్నారు. తాగునీటి సమస్యలతో పాటు పారిశుధ్యం పై దృష్టి సారించాలని గ్రామాలలో చెత్తాచెదారం కానరాకుండా గ్రీన్ అంబాసిడర్ల తో చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలించే ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు బద్ధకం వీడి ప్రతి గ్రామం సర్వే చేసి ప్రతి సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మండలంలోని కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు

# పదవి విరమణ ప్రతి ఉద్యోగ జీవితంలో భాగమే

లక్ష్మీ నరసయ్య సేవలు మరువలేనివి – రూరల్ సీఐ వరప్రసాద్



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ ఒక భాగమేనని, నిబద్ధతతో పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని రాయచోటి రూరల్ సి ఐ వరప్రసాద్ పేర్కొన్నారు నిబద్ధతతో నిజాయితీతో ఎనలేని సేవలు పోలీస్ శాఖకు అందించిన లక్ష్మీనరసయ్య సేవలు మరువలేనివని వారు కొనియాడారు. సుండుపల్లె మండల పోలీస్ స్టేషన్లో అనేక కాలం సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్ గా పదవీ విరమణ చేసిన లక్ష్మీనరసయ్యను వారి కుటుంబ సమేతంగా పోలీసు స్టేషన్లో సన్మానించారు అనంతరం ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ పదవిలో ఉన్నప్పుడు మంచి పేరు తెచ్చుకుంటే జీవితాంతం గుర్తుంచుకుంటారని తెలిపారు . అనేక అవార్డులు రివార్డులు పోలీసు శాఖలో చేసిన సేవలు గాను అందుకున్న లక్ష్మీ నరసయ్య వృత్తిలో చూపిన నిబద్ధతను పోలీస్ శాఖలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మండల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవి విరమణ చేసిన లక్ష్మీనరసయ్య ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గతంలో పని చేసినఏఎస్ఐలు వెంకటరమణ, బ్రహ్మం ప్రస్తుత సిబ్బంది పాల్గొన్నారు

## పూర్వపు విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** పూర్వపు విద్యార్థుల కలయిక సమ్మేళన కార్యక్రమం మండలంలోని మాధవరం 1 ఎస్.కె ఆర్ నగర్ జి వి ఎస్ ఓరియంట్ హై స్కూల్ నందు బుధవారం 1995 సం,10 వ తరగతి పూర్వపు విద్యార్థినీ విద్యార్థుల కలయిక సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ కలుస్పాండెంట్ గంజి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కలయిక ఒక పండుగ లాంటిదని 19 95 సంవత్సర పూర్వపు 10 వ తరగతి విద్యార్థులు అందరూ ఎంతో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డారని అలనాటి విద్యార్థి విద్యార్థినిలు ఉపాధ్యాయ రంగానికి ఎంతో గౌరవం ఇచ్చే వారిని అన్నారుపూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులు కొంతమంది అనారోగ్యాల కారణం చేత మృత్యువాత, పడ్డారని విద్యార్థిని విద్యార్థులు గుర్తు పెట్టుకొని సమ్మేళన కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున జరపడం సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జిలాని భాష రిటైర్డ్ హెడ్మాస్టర్ మల్లికార్జున ఉపాధ్యాయులు పి సుబ్బరామరాజు, చెన్నకేశవరెడ్డి, , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ముస్తఫా హజరత్ మృతి బాధాకరం



**కలికిరి మేజర్‌న్యూస్:** నల్లారి కుటుంబ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జమాయత్ ఉల్మాయేహింద్ జిల్లా సెక్రెటరీ ముస్తఫా హజరత్ మృతి చెందడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం ఉదయం ముస్తఫా హజరత్ పార్థివ దేహాన్ని చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సీనియర్ కార్యకర్తనుకోల్పోయామంటూఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలపట్ల ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఎం ఎల్ ఏ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఏ అవసరంవచ్చినా తెలుగు దేశం పార్టీ, నల్లారి కుటుంబంఆదుకుం టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం రెడ్డి,మైనార్టీ నాయకుడు, వైజాగ్ భాష, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడవి జంతువులను చంపితే కేసులు తప్పవు

ఫారెస్టే సెక్షన్ అధికారి సుధాకర్

**కలకడ,మేజర్‌న్యూస్:** పంటలను నష్టం కలిగిస్తున్నాయని రైతులు అడవి జంతువులైన పందులు దుప్పిలు, జింకలు ఏనుగులు జాతీయ పక్షి నెమలి పక్షులను ఉరితీసికాని, విద్యుత్ తీసుకాని కొట్టి కాని చంపిన చట్టపరమైన కేసులు తప్పవని మదనపల్లి డివిజన్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి సుధాకర్ హెచ్చరించారు. కోన,గుడిబండ, నడిమిచెర్ల, గ్రామాలలో ఫారెస్ట్ బీట్ అధికారి రామ చంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. రైతులు పండించిన పంటలకు అడవి జంతువులు నష్టం కలిగిస్తే సమాచారం ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపి రైతులకు పంట నష్టపరిహారమం అందించే విధంగా కృషి చేస్తాం అన్నారు. పంట కోసం అడవి పందువులు వస్తాయని కరెంట్ (విద్యుత్ తీగులు తీస్తే వన్యప్రాణులు పక్కా పొలాల రైతులు, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. జంతువుల కోసం మనుషులు కోల్పోతారని గుర్తు చేశారు. పంటల రక్షణ కోసం పాత పద్ధతిలో ఎత్తుగా ముళ్ళకంచి ఏర్పాటు చేసుకోవాలని, తీగల బెదుర్లు వంటిని వినియోగించుకోవాలి తప్ప వాటిని చంపడానికి కృషి చేయకూడదు అన్నారు.పంటలరక్షణవలె అడవికి నిప్పండించకుండా అడవిని రక్షించు కోవాల్సిన బాధ్యత రైతుల పైన ఉందని తెలియజేశారు.



## అన్నమాచార్యలో ఆరోగ్య శాస్త్రాల శాఖ ప్రారంభోత్సవం

నూతన విద్యార్థులకు స్వాగతం




**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేటలో ఆరోగ్య శాస్త్రాల శాఖను మొదటిసారి ప్రారంభించి, ఈ శాఖకు చెందిన మొదటి బ్యాచ్ విద్యార్థులకు "ఇనాగురల్ ఒరియెంటేషన్ ప్రోగ్రామ్" ఘనంగా నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శాస్త్రాల పాఠశాలలో మొదటిగా మూడు కోర్సులు ప్రారంభించబడ్డాయి ు బి.ఎస్‌సి అనెస్తీషియా టెక్నాలజీ అండ్ ఆపరేషన్ టెక్నాలజీ, బి.ఎస్‌సి మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (ఎమ్.ఎల్.టి) మరియు బి.పి.టి ఫిజియోథెరపీ. ఈ కోర్సులు ఆరోగ్య రంగంలో ప్రాధాన్యత వహిస్తున్న పారామెడికల్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. సి. గంగిరెడ్డి (చాన్స్‌లర్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), డా. ఇ. సాయిబాబా రెడ్డి (వైస్ చాన్స్‌లర్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం), శ్రీ సి. యల్లారెడ్డి(చైర్మన్, ఎ.ఐ.టి.ఎస్ రాజంపేట),డా. పి. ద్వారకానాథ రెడ్డి (ఆరోగ్య శాస్త్రాల పాఠశాల ఇన్‌చార్జ్) ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చాన్స్‌లర్ డా. సి. గంగిరెడ్డి గారు మాట్లాడుతూ – "పారామెడికల్ కోర్సులు నేటి ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అనెస్తీషియా, ల్యాబ్ టెక్నాలజీ, ఫిజియోథెరపీ వంటి రంగాల్లో నిపుణుల అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. దేశంలో ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తృతంగా అందించడానికి ఈ కోర్సులు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ డా. ఇ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ – "ఆరోగ్య రంగం ఎన్నటికైనా ప్రజల జీవనశైలిపై ప్రభావం చూపే కీలకమైన






విభాగం. నేటి యువత ఈ రంగంలో నైపుణ్యాన్ని సాధించటం ద్వారా సమాజానికి విలువైన సేవలు అందించవచ్చు. శాస్త్రీయ అవగాహన, శిక్షణ మరియు నైతిక విలువల సమ్మేళనమే ఈ కోర్సుల ప్రత్యేకత" అని అన్నారు. ఇప్పటి రోజుల్లో ఆరోగ్య శాస్త్రానికి గల ప్రాధాన్యం మరింత పెరిగింది. ప్రాథమిక ఆరోగ్య సేవల నుండి ప్రత్యేక చికిత్సల వరకు, ప్రతి రంగంలో పారామెడికల్ నిపుణుల అవసరం ఉంది. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. కార్యక్రమం చివరలో డా. పి. ద్వారకానాథ రెడ్డి మాట్లాడుతూ – "భారతదేశంలో పారామెడికల్ విద్యకు మంచి భవిష్యత్తు ఉంది. విద్యార్థులు నైపుణ్యాలతో అభివృద్ధి చెందుతూ, సమాజానికి సేవలందించగలుగుతారు" అని తెలిపారు.

## పుల్లంపేటలో ప్రయాణికుల కష్టాలు తీర్చేందుకు ముందడుగు

బైపాస్‌లో బస్సు షెల్టర్ ఏర్పాటుకు పనులు ప్రారంభం - ఎంపీపీ అధ్వర్యంలో పనులు ప్రారంభించిన సర్పంచ్ - హర్షం వ్యక్తం చేస్తున్న పుల్లంపేట ప్రజలు



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** అనేక రోజులుగా పుల్లంపేట ప్రజలు అనుభవిస్తున్న సమస్యకు బుధవారం నాడు పరిష్కరించేందుకు వైసిపి నాయకులు ముందడుగు వేశారు. కడప చెన్నై జాతీయ రహదారిలోని పుల్లంపేటలోనీ ప్రజలు బస్ షెల్టర్ లేక కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో బైపాస్ లో బస్సు షెల్టర్ నిర్మాణానికి బీజం పడిన ప్రభుత్వం మారడంతో ప్రజలకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి. అయితే సంవత్సరం దాటుతున్న ప్రస్తుత ప్రభుత్వంలో ఆ ఊసే లేకపోవడం, ఎండా కాలంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఉండడంతో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులే బస్ షెల్టర్ నిర్మాణానికి బుధవారం పనులు ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట బైపాస్ నందు గారాల మడుగు గ్రామపంచాయతీ సరిహద్దు నందు మండల అధ్యక్షులు ముద్దా వెంకట సుబ్బారెడ్డి ఎట్టకేలకు నూతన బస్టాండ్ నిర్మించుటకు శ్రీకారం చుట్టడంతో ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రెసిడెంట్ నిధుల నుండి సుమారు ఆరు



లక్షల రూపాయలతో ఈ బస్సు షెల్టర్ నిర్మిస్తున్నారనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, గారాల మడుగు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మరియు గారాల మడుగు సర్పంచ్ మహమ్మద్ అలీ మరియు స్థానిక నాయకుడు భోగా పార్థసారథి పాల్గొనడం జరిగినది.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలపై అక్షయ తృతీయ పురస్కరించుకొని మండలంలోని మాధవరం గ్రామం ఆలీ నగర్ మదీనా మసీదు వద్ద బుధవారం ముస్లిం సోదరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రూరల్ అండ్ ఎన్విరాన్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ రవీంద్రబాబు బుధవారం మాట్లాడుతూ మహిళలకు 18 సం, పురుషులకు, 21 సంవత్సరం పూర్తి పూర్తి ఆయన వెంటనే వివాహాలు చేయాలని బాల్య వివాహాలు చేపడితే మహిళలకు ఆరోగ్య సమస్యలువస్తాయనివారిచదువు మధ్యలోనే ఆగి పోయేఅవకాశంఉందనితెలిపారు బాల్య వివాహాలు చేపడితే కఠినమైన చట్టాలు ఏర్పడ్డాయని తెలిపారు కార్యక్రమంలోగ్రామప్రజలుమహిళలు పాల్గొన్నారు



## ఎంపీ నిధులతో మండల అభివృద్ధికి కృషి చేయండి

– ఎంపీ మిథున్ రెడ్డి



**కలికిరి మేజర్‌న్యూస్:** ఎంపీ నిదులతో మండల అభివృద్ధికి కృషి చేయాలని మండల వైసీపీ నాయకులను ఎంపీ మిథున్ రెడ్డి ఆదేశించారు. బుధవారం రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి తిరుపతి నుండి సిటిఎం కు వెళుతుండగా మార్గమధ్యలో కలికిరి క్రాస్ రోడ్ వద్ద సమాచారం హక్కు చట్టం అధ్యక్షుడు మద్దిరాల మల్లికార్జున ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడికి వచ్చిన వైసీపీ నాయకులను ఆయన పలకరించి వారి క్షేమసమాచారాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీ నిధులను మండల అభివృద్ధికి ఖర్చు చేసే విధంగా చూడాలని, మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నాయకులంతా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి బావాజీ,వేంపల్లి ఫయాజ్, వేంపల్లి ఖాదర్ బాషా, మాజీ సర్పంచ్ వెంకటపతి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మిన్నం రెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం తో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి నాయకుడు మౌర్య రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎం కె ఆర్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో స్వర్గీయ మిన్నమరెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. గెలుపోటములను సమానంగా భావించి క్రికెట్ ను ఆస్వాదించాలని కోరారు. క్రీడల వలన సమాజంలో గుర్తింపు తో పాటు దేశం తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం కూడా లభిస్తుందని అన్నారు. మండల స్థాయిలో ఎంతో నాణ్యమైన క్రీడాకారులు ఉన్నారని అన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో సూపర్ కింగ్స్ జట్టు టాస్ గెలిచి నిర్ణీత 15 ఓవర్లకు పది వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేయగా చెరుకు వాండ్లపల్లి జట్టు 15 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 139 పరుగులు సాధించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, గిరిజన సంఘ నాయకుడు విశ్వనాథ్ నాయక్, తెలుగు యువత మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్, టిడిపి సీనియర్ నాయకుడు చెన్నం శెట్టి వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా ఆర్గనైజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**కలికిరి మేజర్ న్యూస్:–** కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్ ఎల్లయ్య ఆధ్వర్యంలో సచివాలయం 3లో చలివేంద్రాన్ని ఈవో అశోక్ ప్రారంభించారు. గత కొద్ది రోజులుగా సచివాలయం 3 లో జరుగుతున్న ఆధార్ అప్డేషన్ ఈ కేవైసీ వంటి పనుల కోసం నిత్యం చిన్నపిల్లల నుండి పెద్దవారి దాకా అక్కడికి రావడంతో వారిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి దాహం తీర్చడానికి అక్కడ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఈవో అశోక్ తెలిపారు. ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడంతో అక్కడ ఉన్న గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు యోగేష్ రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664